- రాహుల్‌గాంధీకి యూపీ కోర్టు సమన్లు
- ధారావి ప్రాజెక్టును నిరసిస్తూ ఠాక్రే ర్యాలీ
- త్వరలో వాతావరణానికి తగ్గట్టు మారే దుస్తులు!
- కశ్మీర్ సరిహద్దుల్లో 300మంది ఉగ్రవాదులు
- అయోధ్యకు వందరోజులపాటు వెయ్యి రైళ్లు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




అమ్మాయిలు అదుర్స్

ఇంగ్లండ్‌పై జయభేరి

347 పరుగుల తేడాతో టెస్టు క్రికెట్ చరిత్రలో నయా రికార్డు › 8


ఆదివారం SUNDAY 17.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+8+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+8+32 Pages SUNDAY Supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 172 ‖ వెల (Price) రూ.8.00


ధనుర్మాసం ప్రారంభం

ఆదివారం, సూర్యోదయం: 6-39, సూర్యాస్తమయం: 5-45. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: పంచమి సాయంత్రం 5-33 వరకు. నక్షత్రం: ధనిష్ఠ రాత్రి 2-54 వరకు. వర్జ్యం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-50 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-20 నుంచి సాయంత్రం 5-43 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-15 నుంచి సాయంత్రం 4-59 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-14 నుంచి సాయంత్రం 6-44 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# వాడివేడిగా ధన్యవాదన!

ధన్యవాద తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం.. బీఆర్‌ఎస్ నిరసనకు చాన్సివ్వకుండానే సభ వాయిదా

## కచ్చితంగా 6 గ్యారెంటీల అమలు



- గత సర్కారులో శాండ్ మాఫియా దాడులు
- మేనేజ్‌మెంట్ కోటాలో వస్తే ఇదే ఇబ్బంది
- రాష్ట్రంలో నిర్బంధం పోయి మార్పొచ్చింది
- ఎన్నారైలతో ఇబ్బందే.. విషయం తెల్వదు
- చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు
- ఎవరో పెట్టిన బీఆర్‌ఎస్‌లో వీరంతా చేరారు!
- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు టీ న్యాబ్
- నిషేధాలు ఎత్తేసి నిర్బంధ పాలనకు తెర
- అమరుల కుటుంబాలను పట్టించుకోలె
- పదేండ్లలో 8 వేల మంది రైతుల ఆత్మహత్య
- రైతు బీమాకాదు.. పంట బీమా ఉండాలె
- సోనియమ్మ నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యం
- ధన్యవాద తీర్మానంపై చర్చలో సీఎం రేవంత్

- సామాజికన్యాయం ఏడో గ్యారెంటీ
- ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాల భర్తీ
- కందుకూరు వరకు మెట్రోరైలు విస్తరణ
- మూసీ కారిడార్ సంపూర్ణంగా అభివృద్ధి
- నిజాం షుగర్ ఫ్యాక్టరీపై కమిటీ వేస్తాం
- ఆరోగ్యశ్రీలో 10 లక్షల వరకు చికిత్స: సీఎం

› 4



అసెంబ్లీ నుంచి బయటకు వస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్ తదితరులు

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): గవర్నర్ ప్రసంగానికి శాసనసభ ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో వాడివేడిగా చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాదప్రతివాదాలతో సభ కొనసాగింది. విపక్షాల వివరణ, అధికార పక్షం సమాధానం చెప్పకుండానే బుధవారం (ఈ నెల 20) నాటికి వాయిదా పడింది. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన శాసనసభ సాయంత్రం వాయిదాపడే వరకు ఉత్కంఠభరితంగా సాగింది. బీఆర్‌ఎస్ క్లారిఫికేషన్, అధికార కాంగ్రెస్ సమాధానం లేకుండా సభా సంప్రదాయాలకు భిన్నంగా వాయిదాపడింది. దీనిపై బీఆర్‌ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తంచేసింది. సభా సంప్రదాయాలను పాటించకుండా ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వం తొలిరోజే ఖూనీ చేసిందని ఆరోపించింది. వ్యక్తిగత విమర్శలకే అధికార పార్టీ ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని చూసినట్టు సభానాయకుడి వ్యవహారశైలి ఉన్నదని బీఆర్‌ఎస్ ఆక్షేపించింది. ఉదయం సభ ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మాన చర్చను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. దీనిపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యే కే తారక రామారావు, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ, సీపీఐ › 4వ పేజీలో

## గవర్నర్ ప్రసంగమా? రాజకీయ ప్రసంగమా?



*చరిత్ర దాస్తే దాగేది కాదు. ప్రగతిభవన్‌లో శిలాఫలకంపై కేసీఆర్ పేరుపై మట్టి పూయగానే చరిత్ర మరుగునపడిపోదు. తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలు తెంచిన కొడుకు కేసీఆర్. గవర్నర్ ప్రసంగంలో మార్పు మొదలైంది.. నిర్బంధం పోయింది అన్నారు. నిజమే.. 2014 జూన్ 2న దాస్య శృంఖలాల నుంచి తెలంగాణకు విముక్తి లభించింది. ఆ రోజునే నిర్బంధం పోయింది. -కేటీఆర్*

› 5

- గతంలో ఇసుకపై వచ్చిన ఆదాయం కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి పోయిందా?
- నామినేటెడ్ కోటాలో సీఎం అయ్యిందెవరు?
- 2014 జూన్ 2నే తెలంగాణకు విముక్తి
- ఎన్నారైలకు టికెట్లు అమ్ముకున్నదెవరో?
- ఇవాళ కాంగ్రెస్‌లో దూరి సీఎం అయ్యిందెవరో?
- టీ న్యాబ్‌ను ఏర్పాటు చేసిందే బీఆర్‌ఎస్
- డ్రగ్స్ నివారణకు వెయ్యి శాతం సహకరిస్తాం
- 2012లో ప్రగతిభవన్‌కు కంచె వేసిందెవరు?
- తెలంగాణ బిడ్డలను బలితీసుకున్నదెవరు?
- పంటల బీమాకు, రైతుబీమాకు తేడా తెల్వదా?
- ఇందిరమ్మ రాజ్యం అంటే గంజికేంద్రాలు..
- ఆకలి చావులు.. నియంతృత్వం...ఎన్‌కౌంటర్లు
- తిరోగమన నిర్ణయాలను వ్యతిరేకిస్తాం: కేటీఆర్

## జోనల్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలి

ఉమ్మడి జిల్లాకో జోన్ చేయాలి.. 317 జీవోను పునఃసమీక్షించాలి: ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి › 4

## డాక్టర్ల సమ్మె సైరన్



### 19 నుంచి విధుల బహిష్కరణకు నిర్ణయం

హైదరాబాద్/హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): వైద్యశాఖలో సమ్మె సైరన్ మోగింది. పలు డిమాండ్ల సాధన కోసం సమ్మెకు వెళ్లాలని జూనియర్ డాక్టర్లతోపాటు సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు నిర్ణయించుకున్నారు. ఈ నెల 19 నుంచి విధులు బహిష్కరించనున్నట్టు తెలంగాణ సీనియర్ రెసిడెంట్ › 5వ పేజీలో

ఐడీ కార్డు లేకుంటే టికెట్ తప్పనిసరి

## లేదంటే 500 ఫైన్

- స్థానికత ధ్రువీకరణ కోసమే ఐడీ
- తప్పకుండా కండక్టర్‌కు చూపాల్సిందే
- నేటి నుంచి పక్కాగా అమలు: సజ్జనార్

› 3



## నిప్పంటించుకొని నిరసనకు ప్లాన్!

- పార్లమెంట్‌లో అలజడి కోసం మూడు ప్రణాళికలు రచించిన నిందితులు
- చివరికి మూడో ప్రణాళిక ఖరారు
- పోలీసు విచారణలో నిందితుల వెల్లడి
- పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనలో ఆరో నిందితుడి అరెస్టు
- సీన్ రీకన్‌స్ట్రక్షన్ యోచనలో పోలీసులు

› 10



## జనగణన తర్వాతే మహిళా రిజర్వేషన్

- 2024 తర్వాతే అమలు
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

› 10








